ఆకాశవాణిహైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తావిభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 25-3-2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ వెలుపలచేపట్టిన ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ పనులు 88 శాతం పూర్తయ్యాయని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు.

2. రాష్ట్రంలో గిరిజనపోడు భూములకు సాగు వసతి కల్పించాలని శాసనసభ్యుడు కోరం కనకయ్య ప్రభుత్వాన్నికోరారు.

3. రంజాన్ మాసాన్నిపురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు సాయంత్రం హైదరాబాద్ ఎల్బీస్టేడియంలోముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసింది.

4. రాష్ట్రంలో గరిష్టఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రంతెలిపింది.

**అసెంబ్లీ - పద్దులు**

హైదరాబాద్ వెలుపల చేపట్టిన ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణపనులు 88 శాతం పూర్తయ్యాయని, మిగతా పనులు కొనసాగుతున్నాయని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. శాసనసభ ఈరోజు వివిధ శాఖల పద్దులపైమూడోరోజు చర్చను చేపట్టింది. పాఠశాల , ఉన్నత, సాంకేతిక విద్య విభాగాలు , క్రీడలు, యువసేవలు, వాణిజ్య పన్నులు, రోడ్లు - భవనాలు , ఆబ్కారి, పర్యాటక, సాంస్కృతిక విభాగాలు, అడవులు, దేవాదాయ శాఖలకు సంబంధించిన పద్దులపై చర్చలో సభ్యులు మాట్లాడారు. బి.ఆర్.ఎ స్ సభ్యులు వేముల ప్రశాంతరెడ్డి మాట్లాడుతున్న సమయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలుగజేసుకొని ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టుకు సంబంధించి జాతీయ రహదారిని కేంద్ర ప్రభుత్వం 161

AA  సెంబర్ తో గుర్తించిందని వివరించారు. మరో రెండు నెలల్లో మిగతా పనులకు సంబంధించిన అనుమతులు రాగలవని పేర్కొన్నారు.

(Soundbyte- Komatireddy)

అంతకుముందు బి.ఆర్.ఎస్ సభ్యులు ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... గత  బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రోడ్లు ,  భవనాల శాఖకు  4 వేల కోట్ల రూపాయలు  మాత్రమే ఖర్చు పెట్టిందని ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించిందని అన్నారు. పంచాయతీ  , రాష్ట్ర రహదారులు , భవనాల కోసం గత ప్రభుత్వం  32  వేల  8 వందల కోట్ల రూపాయలు పైగా నిధులు ఖర్చు చేసిందని లెక్కలతో వివరించారు.  ప్రభుత్వం ప్రస్తుతం ప్రతిపాదించిన హామ్ పద్దతిలో రోడ్ల నిర్మాణానికి గతం  కంటే ఎక్కువ ఖర్చు అయ్యే పక్షంలో  ,  బి.ఆర్.ఎస్ ఈ పద్ధతిని వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. మండలాలను  జిల్లా కేంద్రాలతో అనుసంధానిచ్చే విస్తరణ ప్రాజెక్టులను హామ్ పద్ధతిలో చేపట్టవద్దని ప్రశాంత్ రెడ్డి కోరారు.

(MSL)

**అసెంబ్లీ - గిరిజన భూమలు**

రాష్ట్రంలో గిరిజన పోడు భూములకు సాగు వసతి కల్పించాలని కాంగ్రెస్  శాసన సభ్యుడు కోరం కనకయ్య ప్రభుత్వాన్ని కోరారు. పద్దులపై చర్చలో పాల్గొంటూ ఇల్లందు శాసనసభ నియోజకవర్గంలో రెండు విడతలుగా  26 వేల మంది గిరిజనులకు  89 వేలకు పైగా ఎకరాల భూమికి పట్టాలు అందించినట్టు చెప్పారు. అయితే సాగు వసతి లేక , వర్షాధారంగా పంటలను వారు సాగు చేస్తున్నారని తెలిపారు. సొంత ఖర్చులతో విద్యుత్ సదుపాయాన్ని కల్పించుకునేందుకు, పట్టా భూములపై వారసత్వ హక్కులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కనకయ్య ప్రభుత్వాన్ని  కోరారు.

(MSL)

**అసెంబ్లీ - సునీతా లక్ష్మారెడ్డి**

మహిళలపై తనకు ఎనలేని గౌరవమని , ఉద్దేశపూర్వకంగా ఎవరి మనోభావాలకు కష్టం కలిగించలేదని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు. సభలో సభ్యులు మాట్లాడుతున్నప్పుడు వెనక నుంచి నిరంతరం వ్యాఖ్యలు చేయడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని, అధికార, ప్రతిపక్ష సభ్యులు ఈ అలవాటును మానుకోవాలని కోరారు. తాను చేసిన వ్యాఖ్యలు రన్నింగ్ కాంమెట్రీకి సంబంధించే తప్ప , సభ్యులను ఉద్దేశించి కాదని సభాపతి వివరించారు. బి.ఆర్.ఎస్ సభ్యులు సునీతా లక్ష్మారెడ్డి అంతకుముందు ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ... నిన్న తాను పద్దులపై మాట్లాడుతున్న సమయంలో సభాపతి చేసిన వ్యాఖ్యలు తనకు మనస్తాపాన్ని కలిగించాయని చెప్పారు. పద్దులకు సంబంధించినఅంశంపైనే మాట్లాడుతున్నప్పటికీ, సభాపతి వ్యాఖ్యలు తనకు కష్టం కల్గించాయని విచారం వ్యక్తం చేశారు.

(MSL)

**ఎస్ఎల్బీసీ-చర్యలు**

నాగర్ కర్నూలు జిల్లాలో ఎస్ఎల్బీసీ సొరంగంలో ఏడుగురు కార్మికుల జాడ కోసం 32వ రోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. యంత్రాల సాయంతో మట్టి , ఇతర శఖలాలు తొలగిస్తున్న క్రమంలో కన్వేయర్ బెల్టుకు సుమారు 50 మీటర్ల దూరంలో ఒక మృతదేహం కనిపించినట్లు తెలిసిందని ఆకాశావణి ప్రతినిధి తెలిపారు. వెలికి తీసేందుకు రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

పిటిసి, నాగర్ కర్నూల్

**కామారెడ్డి-కలెక్టర్**

కామారెడ్డి జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ కోసం అన్ని ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలు , కళాశాలల్లో యాంటీడ్రగ్స్ కమిటీలను వేశామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఈ మేరకు జిల్లా స్థాయి నార్కో కో-ఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్

మాదకద్రవ్యాల నిర్మూలన కోసం రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. మత్తు పదార్థాల బానిసలకు కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కౌన్సిలింగ్ , చికిత్స కోసం ప్రత్యేక సదుపాయం ఉందని, బాధితులు దానిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

(PTC – కామారెడ్డి)

**ఇఫ్తార్ విందు**

రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు సాయంత్రం హైదరాబాద్ఎల్బీ స్టేడియంలోముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. ఈ కార్యక్రమం నేపథ్యంలో ఎల్బీస్టేడియం పరిసర ప్రాంతాలలో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు అమలు చేస్తున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

(డెస్క్)

**మహబూబ్నగర్-ఎమ్మెల్యే**

మైనార్టీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని మహబూబ్ నగర్ఎమ్మెల్యే శ్రీనివాస్రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలో నిన్నరాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లపాటు మైనార్టీ వర్గాలను పట్టించుకోలేదని అన్నారు.

పిటిసి, MBNR

**మంచిర్యాల జిల్లా-పత్తి విత్తనాలు పట్టివేత....**

మంచిర్యాల జిల్లా తాండూరులో 247 కిలోల నిషేధిత పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకొని 8 మందిని అరెస్ట్ చేసినట్లు డీసీపీ భాస్కర్ తెలిపారు . ప్రజలు , రైతులు సహకరిస్తే మంచిర్యాల

జిల్లాను నిషేధిత పత్తి విత్తనాలు వినియోగించని ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించాలని వ్యవసాయశాఖ సిబ్బందికి సూచించారు.

**సౌండ్ బైట్**

(పీటీసీ, మంచిర్యాల)

**జగిత్యాల-కొండగట్టు**

జగిత్యాలజిల్లాలోని కొండగట్టు ఆంజనేయ స్వామి చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ఏప్రిల్ 11వ తేదీ నుంచి రెండు రోజులపాటు జరుగనున్నాయి. హనుమాన్ జయంతి సందర్భంగా వేలాది మంది భక్తులు కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి రానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

సౌండ్ బైట్ ... బి సత్యప్రసాద్

(పీటీసీ, జగిత్యాల)

**వాతావరణం**

రాష్ట్రంలో రాబోయే వారం రోజుల పాటు వాతావరణం పొడిగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈరోజు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణంగా ఉంటూనే ఆ తర్వాత క్రమంగా 2 నుంచి 3 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. రేపటికి గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి చేరుకునే అవకాశం ఉందని తెలిపింది. ఆ తర్వాత క్రమంగా 2 నుంచి 3 డిగ్రీల మేర పెరగవచ్చని అంచనా వేసింది.

(డెస్క్)

**నిర్మల్-విద్యుత్**

నిర్మల్ జిల్లాలో విద్యుత్ వినియోగదారులకు ఉత్తమమైన సేవలు అందించేందుకు కొత్త విద్యుత్ కనెక్షన్లను ఇక నుంచి సులభంగా మంజూరు చేస్తామని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ సుదర్శనం తెలిపారు. సంస్థ నిబంధనల ప్రకారం కొత్త సర్వీసులు ఆలస్యం కాకుండా దరఖాస్తుదారుని కిసంక్షిప్త సందేశం రూపంలో దరఖాస్తు స్థితిని తెలుసుకునే వెలుసుబాటు కల్పిస్తున్నామని చెప్పారు.

(పీటీసీ, నిర్మల్)

**నిర్మల్-పంటనష్టం**

నిర్మల్ జిల్లాలోఅకాల వర్షాల కారణంగా పంట దెబ్బతిన్నది. లక్ష్మణ చందా , మామడ, ఖానాపూర్, కడెం, దస్తురాబాద్మండలాల్లో నిన్న సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దాంతో చేతికివచ్చిన మొక్కజొన్న పంట దెబ్బతిని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరుతున్నారు.

(పిటిసి నిర్మల్ జిల్లా)

**కొత్తగూడెం-ప్రమాదం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం బేతాళపాడు సమీపంలోని పెద్దవాగులో కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ బోల్తా పడింది. దీంతో 20 మంది కూలీలకు గాయాలు అవ్వగా.. వారిలో ఇద్దరిపరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిని 108 వాహనాల ద్వారా కొత్తగూడెం ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

(పీటీసీ, కొత్తగూడెం)